తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రా॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

గురువారం
07 మే 2026

పేజీలు 8



## రైతును రాజును చేయాలన్నదే మా సంకల్పం

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, మే 06(జనంసాక్షి) :** రైతులను రాజులు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులను రాజు చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఇందులో భాగంగానే రైతులకు ఎన్నడూ లేనటువంటి విధంగా రుణమాఫీ చేయడం జరిగిందని, వ్యవసాయ పెట్టుబడికి రైతు భరోసా కల్పిస్తున్నామని, వ్యవసాయ యంత్రాలపై ప్రత్యేక సబ్సిడీ అందిస్తున్నామని తెలిపారు. రైతు వారోత్సవాలలో భాగంగా హనుమకొండ వేదికగా మూడు రోజులపాటు విస్తృత స్థాయి అవగాహన కల్పిస్తూ వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ వివరాలను తెలియపరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రైతులందరూ ఒకే రకమైన పంట సాగుపై ఆధారపడకుండా, భౌగోళిక పరిస్థితులు, ప్రజల డిమాండ్‌ను బట్టి పంటల సాగు మార్చాలని సూచించారు. వరి, పప్పుధాన్యాలు, పత్తి, పామాయిల్, కందులు, జొన్నలు వంటి రకరకాల పంటలు పండిస్తేనే సమతుల్యత ఉంటుందన్నారు. అధికారులు రైతులకు లాభం వచ్చే పంటలపై, కష్టం తక్కువ ఫలితం ఎక్కువ వచ్చే విధానాలపై, పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం, మే 06(జనంసాక్షి) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలి లో భాగంగా బుధవారం ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం లోని ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తు ఫామ్ ను రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి, కొండాయి, దొడ్ల, మల్యాల, దొడ్ల కొత్తూరు, గోవిందరాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఏటూరునాగారం మండలం చిన్నబోయిన పల్లి గ్రామం లోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో చిన్నబోయినపల్లి, శివాపూర్, షాపల్లి గ్రామాల ప్రజల నుంచి మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లా లో వినూత్నంగా గ్రామాలలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళు న్నామని స్పష్టం చేశారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు. కొండాయి గ్రామంలో అర్హులైన మిగితా 8లో



## పంటలు కొంటారా... లేక తన్నులు తింటారా..

- వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో ప్రభుత్వానికి హెచ్చరిక
- పండించిన ప్రతి గింజను కొనేదాకా కాంగ్రెస్ని వదిలిపెట్టం
- రాష్ట్రంలోని రైతన్నల అవస్థలపై కష్టాలపై ఆవేదన
- రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను వంచించారు
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పలు తీర్మానాలను చేసిన రైతు సంగ్రామ సదస్సు

వరంగల్ బ్యూరో, మే 06 (జనం సాక్షి) : రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరి సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు. బుధవారం వరంగల్ నగరంలోని హంటర్ రోడ్ లో రైతు సంగ్రామ సదస్సును నిర్వహించారు.

వార్త వివరాలు మెయిన్ 1లో



## రైతులు ఐక్యంగా ఉంటేనే లాభసాటి వ్యవసాయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతులు ఐక్యంగా ఉంటేనే లాభసాటి వ్యవసాయం చేయొచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు రైతు వేదికలో బుధవారం సహకార భావం - రైతు బలం, ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ రైతు సింగిల్ గా ఉంటే సరైన సమయానికి సరైన ఆలోచన రాకపోవచ్చన్నారు. రైతులందరూ సమిష్టిగా మిగితా 8లో

## కౌన్సిల్‌లో 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

- ఐదు సంవత్సరాలలో 3331 కోట్ల రూపాయల అభివృద్ధి
- ఐదేళ్లపాటు సేవ చేసే అవకాశం రావడం అదృష్టం
- వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
- నగరపాలక సంస్థలో చివరి కౌన్సిల్ సమావేశం




**వరంగల్ బ్యూరో, మే 06 (జనం సాక్షి) :** వరంగల్ నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరంగల్ మహానగరానికి 5 ఏళ్ల పాటు సేవ చేసే అవకాశం రావడం గర్వకారణం అన్నారు. కౌన్సిల్ లో 76.56 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. పార్టీలకు అతీతంగా పాలకవర్గం సమష్టిగా పని చేసి అభివృద్ధి సాధించింది అన్నారు.అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు పునాది - నగర భవిష్యత్తుకు కీలక అడుగు పడిందని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సహకారంతో భారీ నిధులు, కీలక ప్రాజెక్టులు వచ్చాయన్నారు .గత 5 ఏళ్లలో రూ. 3331 కోట్లతో 6676 అభివృద్ధి పనులు జరిగాయని మేయర్ సుధారాణి వివరించారు.సుమారు 60% పనులు పూర్తి, మిగిలినవి వేగంగా కొనసాగుతున్నాయి.

### స్మార్ట్ సిటీ ద్వారా రూ. 950 కోట్లతో ఆధునిక మౌలిక వసతులు

స్మార్ట్ రోడ్లు, జంక్షన్లు, చెరువుల సుందరీకరణ, నగరానికి కొత్త రూపు తీసుకొచ్చాయన్నారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం -- ప్రతిరోజూ నీటి సరఫరా,పారిశుద్ధ్య రంగంలో విప్లవాత్మక మార్పులు వరదల సమయంలో వేగవంతమైన సహాయం. ప్రజల పట్ల బాధ్యతాయుత స్పందన.రూ. 100 కోట్ల ఎస్ పి వి నిధులతో రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జులు, చెరువుల అభివృద్ధి జరిగిందన్నారు.రూ. 25 కోట్ల స్పెషల్ ఫండ్ ం రూ. 550 కోట్ల యుఐడిఎఫ్ వరద నివారణ చర్యలు.రూ.100 కోట్లతో ఖిలా వరంగల్ ఔటర్ రోడ్డు అభివృద్ధి - మిగితా 8లో

## బాధ్యతలు చేపట్టిన అమీనాబాద్ సొసైటీ పాలకవర్గం



**చెన్నారావుపేట, మే 6( జనం సాక్షి):** అమీనాబాద్ సొసైటీ పాలకవర్గం బుధ వారం బాధ్యత లను చేపట్టింది. సహ కార శాఖ స్పెషల్ కమిషనర్, సహ కార శాఖ తెలంగాణ రిజిస్టార్, జిల్లా సహకార శాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు అమీనాబాద్ సొసైటీ పర్సన్ ఇన్చార్జి అధ్యక్షు లుగా మురహరి రవి ఆధ్వర్యంలో బాధ్యతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, డైరెక్టర్లు బండి స్వరూప, భూక్య హుస్సేన్, మాదారపు నరసయ్య, అనుమల ఏకాంతం, దొంతర బోయిన కొమ్మాలు, అలవాల శాంతమ్మ, మొగిలి వెంకట్ రెడ్డి, గడ్డల స్వరూప, ముస్కు ఐలయ్య, అనుముల రవి, మల్లాడి వీరారెడ్డి, సంఘ కార్యదర్శి పులి రమేష్, సంఘ సిబ్బంది అశోక్, ఎల్లయ్య, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**హనుమకొండ ప్రతినిధి మే 6 (జనం సాక్షి) :**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, సుబేదారి, హనుమకొండ ప్రాంగణంలో బుధవారం డైనింగ్ హాల్ శంకుస్థాపన, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ప్రారంభోత్సవం మరియు రెడ్ క్రాస్ మార్గ్ పేరు బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల వసంత59వ డివిజన్ కార్పొరేటర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్లు ఎన్. రవి, ఇ.వి.శ్రీనివాస్ రావు, పెద్ది వెంకటనారాయణ గౌడ్, పాపి రెడ్డి మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. .

## రైతు సంగ్రామ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

### జెండా ఊపి ప్రారంభించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, మే 6 ( జనం సాక్షి):** హనుమకొండలో కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన రైతు సంగ్రామ సదస్సుకు బుధవారం గ్రామాలలో నుండి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్నదాతలను మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ ను గద్దె దించేందుకు రైతన్నలు సిద్ధంగా ఉన్నారన్నారు. అంతేకాక మాట తప్పిన కాంగ్రెస్ సర్కార్ కు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని రైతు సదస్సుకు విశేష స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సర్పంచులు బుర్ర సుదర్శన్ గౌడ్, యాట సుధాకర్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, లింగాపురం మాజీ ఎంపిటిసి పసునూటి రమేష్, పుల్లయ్య బోడు తండా మాజీ సర్పంచ్ బోడ సమ్మ నాయక్, వేములపల్లి కుమారస్వామి, మేడి సతీష్, కందకట్ల సాంబయ్య, గొడిశాల సురేందర్, మొర్రి కట్టయ్య, బండి రమేష్, అడుప రమేష్, కొర్ర మోహన్, సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యకు వెలుగుదీపం - దేశీరామ్ నాయక్ ప్రస్థానం



**మహబూబాబాద్ ప్రతినిధి, మే 6 (జనం సాక్షి):**ఒక అధికారి వచ్చాడంటే మార్పు వస్తుందా? అన్న అనుమానాలను నిజం చేసి చూపించిన నాయకత్వం ఆయనది.ఒకప్పుడు సమస్యలతో సతమతమై పోయిన గిరిజన ఆశ్రమ పాఠశాలలు... మౌలిక సదుపాయాల కొరత, విద్యార్థుల ఇబ్బందులు, బోధనలో లోపాలు---ఇవి సాధారణ దృశ్యాలు. కానీ దేశి రామ్ నాయక్ బాధ్యతలు స్వీకరించిన రోజుతోనే పరిస్థితులు మారడం ప్రారంభమైంది. "సమస్యలేని విద్యాలయాలు" అనే లక్ష్యాన్ని ముందుంచుకొని ఆయన మొదలుపెట్టిన ప్రయాణం, నేడు విజయగాథగా మారింది.ప్రతి పాఠశాలను స్వయంగా సందర్శిస్తూ, విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం ఆయన ప్రత్యేకత. వసతి, ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత---ఏ అంశాన్నీ ఆయన వదిలిపెట్టలేదు. ఎక్కడ లోపం కనిపించినా వెంటనే పరిష్కారం... ఇదే ఆయన పని తీరు. ఫలితంగా, విద్యార్థులకు ప్రశాంతమైన చదువు వాతావరణం ఏర్పడింది.కానీ మార్పు అక్కడితో ఆగలేదు... విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపడం ఆయన అసలు విజన్. ప్రేరణాత్మక సమావేశాలు, మార్గదర్శక ఉపన్యాసాల ద్వారా చదువుపై ఆసక్తి పెంచారు. ఒకప్పుడు వెనుకబడిన ఆశ్రమ పాఠశాలలు, ఇప్పుడు పదవ తరగతి ఫలితాల్లో అగ్రస్థానాలకు చేరడం యాదృచ్ఛికం కాదు---అది ఆయన కృషి ఫలితం.ఉపాధ్యాయుల పాత్రను కూడా ఆయన కొత్త దిశలో మలిచారు. "ప్రతి విద్యార్థిని సొంత పిల్లలా భావించాలి" అనే సందేశంతో ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలిచారు. క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తూ బోధన విధానాల్లో నాణ్యత పెంచారు.చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు రాణించేలా ప్రోత్సహించారు. దీంతో ఆశ్రమ పాఠశాలలు కేవలం విద్యా కేంద్రాలుగానే కాకుండా, సమగ్ర అభివృద్ధి సాధించే వేదికలుగా మారాయి. క్రమశిక్షణ, నాయకత్వం, సామాజిక బాధ్యత---ఇవి విద్యార్థుల్లో పెంపొందేలా ఆయన చేసిన కృషి ప్రశంసనీయం.నేటి మహబూబాబాద్... గిరిజన విద్యలో ఒక ఆదర్శంగా నిలుస్తోంది. ఆ విజయానికి వెనుక నిలిచింది దేశి రామ్ నాయక్ యొక్క దూరదృష్టి, అంకితభావం, నిరంతర శ్రమ.గిరిజన విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ మహానాయకుడు, భవిష్యత్తు తరాలకు మార్గదర్శిగా నిలుస్తాడనే నమ్మకం ప్రతి ఒక్కరిలో కనిపిస్తోంది. ఆయన ప్రస్థానం... కేవలం ఒక అధికారిక బాధ్యత కాదు---ఒక ఉద్యమం.

## మొబిలైజేషన్ ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్న భూపాలపల్లి ఎస్పీ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**వార్షిక మొబిలైజేషన్ శిక్షణలో భాగంగా బుధవారం నిర్వహించిన ఫైరింగ్ ప్రాక్టీస్ లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. వరంగల్ జిల్లా అమ్మవారిపేట ఫైరింగ్ రేంజ్‌లో నిర్వహించిన ఈ వార్షిక మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఎస్పీ పాల్గొని అధికారుల ఫైరింగ్‌ను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఆయుధాల పనితీరును పరిశీలిస్తూ, ఎస్పీ కూడా వివిధ రకాల ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆయు ధాల వినియోగంలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో వేగంగా, సమర్థవంతంగా స్పందించే సామర్థ్యం పోలీసు సిబ్బందిలో పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి ఆయుధాల వినియోగంపై పూర్తి ప్రావీణ్యం సాధించాల్సిన అవసరం ఉందని సూచించారు. సీనియర్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు తమ సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్‌పై పూర్తి అవగాహన కల్పించాలని, ఫైరింగ్ గ్రౌండ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనలను స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, అందుకు అవసరమైన శిక్షణను నిరంతరం అభ్యసించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. తుపాకులతో విధులు నిర్వహించే అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు పోలీసుల ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి శాంతిభద్రతల పరిరక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ సంపత్ రావు, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సి.ఐలు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తడిసిన ప్రతి ధాన్యం గింజను కొంటాం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనం సాక్షి):**రైతులకు ఇబ్బంది లేకుండా అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహదేవపూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవా ణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరాలు లేని సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం

•సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు

•హనుమకొండలో సిపిఐ శిక్షణా శిబిరం




హనుమకొండ (ప్రతినిధి మే 6 (జనం సాక్షి) :అంతరాలు లేని సమ సమాజ నిర్మాణమే సీపీఐ ధ్యేయం అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. హనుమకొండలో సిపిఐ కార్యకర్తల శిక్షణా శిబిరం బుధవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రస్తుత పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు, ధనికుల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతున్నదని, అయినా పాలకులు పేదల అభివృద్ధిని విస్మరించి కార్పొరేట్, పెట్టుబడిదారీ శక్తుల కోసమే పని చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, తిరిగి మరోసారి వారి అండతోనే అధికారంలోకి వచ్చి వారి మేలుకోసమే పనిచేస్తున్నదని విమర్శించారు. పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. దళితుల, గిరిజనుల, మైనారిటీలపై బీజేపీ పాలిత రాష్ట్రాలలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమని, గడిచిన లోక్ సభ ఎన్నికలలో దేశ ప్రజలు మోదీ కి గుణపాఠం చెప్పినా ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు.తెలంగాణ విభజన హామీలు నెరవేర్చకున్నా కేంద్ర ప్రభుత్వానికి భజన చేస్తున్న బీజేపీ నాయకులు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా శిబిర కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, నాయకులు ఏదునూరి వెంకట్రాజం , కర్రె లక్ష్మణ్, కొట్టెపాక రవి, బత్తిని సదానందం, యాకూబ్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంగ్రామ సభకు తరలిన గులాబీ సైన్యం




బచ్చన్నపేట మే 6 ( జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రంలో రైతులు పడు తున్న బాధను చూడ లేక నేడు వరంగల్ లో చేపట్టిన రైతు సంగ్రా మ సభకు బచ్చన్నపేట మండల ంలోని అన్ని గ్రామాల రైతులు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో వరంగల్ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కాడి నుండి రైతు లను అన్ని విధాలుగా నష్టపరుస్తుందని రైతుబంధు లేదని. రైతు బీమా లేదని. నేడు పండించిన వరి ధాన్యాన్ని ఇంతవరకు కొనుగోలు చేయడం లేదని ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి అర్థమని అన్నారు. మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తేనే రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు. బి ఆర్ ఎస్ కార్య కర్తలు. నాయకులు మహిళలు పాల్గొన్నారు

# మెగా రైతు మేళా సభలో పాల్గొన్న గంగారం రైతులు



గంగారం మే 06 (జనం సాక్షి)తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా సభలో పాల్గొనేందుకు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గంగారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు హనుమకొండలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళ సభకు బస్సులో భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి సీతక్క రైతుల అభివృద్ధి కోసం తీసుకుంటున్న నిర్ణయాల గురించి వివరించడం జరుగుతుందని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి పార్టీ అని రైతులు ఉన్నతంగా ఎదగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# చెన్నారావుపేటలో మొక్కజొన్న రైతుల ధర్నా, రాస్తారోకో

## మొక్కజొన్న కొనుగోలులో తీవ్ర జాప్యం

## బిజెపి జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య



చెన్నారావుపేట, మే 06 (జనం సాక్షి): మొక్కజొన్న రైతులు చెన్నారావుపేట– నెక్కొండ ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం మొక్కజొన్న రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు.మొక్కజొన్న రైతులకు బిజెపి జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సొంత మండలంలో మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందారని విమర్శించారు. ఏప్రిల్ 11న స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతుల ఇబ్బందులను పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రైతులకు గోనె సంచులు కూడా సరఫరా చేయకుండా కాలయాపన చేస్తున్నారని అధికార పార్టీ నాయకులు పైరవీలు చేసిన రైతుల మొక్కజొన్నలను మాత్రమే కొనుగోలు కేంద్రంలో వెనువెంటనే కాంటాలు వేస్తున్నారని సామాన్య రైతులను పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కజొన్నలు కాంటాలు అయినా కూడా లారీలలో తరలించడం లేదని దీంతో రైతన్నలు కొనుగోలు కేంద్రం వద్ద అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు అమ్మకానికి తీసుకువచ్చిన మొక్కజొన్నలను కాంటాలు నిర్వహించాలని కాంటాలు నిర్వహించిన మొక్కజొన్నలను వెంటనే లారీలలో తరలించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇస్లావత్ రామచంద్రు, భూక్య దేవదాస్, రాజు, మొగిలి, లాల్ సింగ్, మల్లయ్య, మహేందర్, సారయ్య, స్వామి, కట్ట స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్ కొరతను, పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

## పేద ప్రజలపై భారం మోపిన మోడీ సర్కార్

## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

## హనుమకొండలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా




హనుమకొండ (ప్రతినిధి మే 6 (జనం సాక్షి) :పెట్రోల్, డీజిల్ కొరతను, గ్యాస్ ధరలను పెంచి పేద ప్రజలపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం భారం మోపిందని, మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో ధరల పెరుగుదల అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి విమర్శించారు. బుధవారం పెట్రోల్, డీజిల్ కొరతను నివారించాలని, పెంచిన గ్యాస్ ధరల తగ్గించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండలోని కాళోజి సెంటర్ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ అధిక ధరలను నియంత్రిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు ధరలను పెంచి పేద ప్రజలపై అధిక భారం మోపుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ కొరత సృష్టిస్తూ, గ్యాస్ ధరలను పెంచడం వలన నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో పాటు రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని, దీంతో పేద ప్రజలు ఇబ్బందుల పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.వాహనదారులను, పేద ప్రజలను కేంద్ర ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తుందని విమర్శించారు. పేద ప్రజలపై అధిక భారం మోపి దోచుకోవడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, పెట్రోల్, డీజిల్ కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఎస్ ఎ స్టాలిన్, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, మామునూరి దామోదర్, గుడికందుల శివ, పూజారి నరేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు

## లారీలు అందుబాటులో ఎందుకు ఉండడం లేదు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లారీలు అందుబాటులో ఉన్నాయని లెక్కలు చెబుతున్నారు కానీ, క్షేత్రస్థాయిలో లారీలు అందుబాటులో ఉండటం లేదని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాలు, పౌర సరఫరాల సంస్థ, రెవెన్యూ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో ధాన్యం కొనుగోళ్లు, రవాణా, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తహసీల్దార్లు, రవాణా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో కనిపించడం లేదని, క్షేత్రస్థాయిలో తనిఖీలు మరింత కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసి, సమన్వయంతో ముందుకు సాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మిల్లుల వద్ద దిగుమతిలో జాప్యం జరుగకుండా సమృద్ధిగా హమాలీలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. లారీలు ఏ ఏ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతున్నారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. టెండర్ లో ఇచ్చిన ప్రకారం లారీలు అందుబాటులో ఉండాలని సహకార, డిఆర్డిఓలు పరిశీలించాలని పర్యవేక్షణ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలుపై ప్రతి రోజు నివేదికలు ఇవ్వాలని డిఎంను ఆదేశించారు. ప్రతి మిల్లు దగ్గర దిగుమతి పర్యవేక్షణకు సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. తహసీల్దార్లు తనిఖీ చేయాలని స్పష్టంచేశారు. రైతులకు ఎలాంటి సమస్య రాకుండా సమన్వయంతో కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, రవాణా అధికారి సంధాని, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి బాబూరావు, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



## రైతు వేదికలో విద్యుత్ సిబ్బందికి సమీక్ష సమావేశం



**చిట్యాల,మే 06( జనం సాక్షి) :**విద్యుత్ భద్రత వారోత్సవాలలో భాగంగా అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ పి సుందర్ కుమార్ అధ్యక్షతన బుధవారం చిట్యాల రైతు వేదికలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, జష్ట్ర పాపిరెడ్డి , డివిజన్ ఇంజనీర్, జగదీష్, ఇంజనీర్,టెక్నికల్ డ సేఫ్టీ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్ మీద పనిచేసేటప్పుడు ాజ తీసుకున్న తర్వాత ఎర్త్ డిశ్చార్జ్ రాడ్(జుఊ ) తప్పకుండా వాడాలని కరెంటు లేదు అని నిర్ధారించుకున్న తర్వాతే పని మొదలు పెట్టవల సిందిగా తెలిపారు., పని వేళలో ఆ జాగ్రత్తగా లేకుండా క్రమ పద్ధతిలో పని జరిగించాలి కోరారు.అకాల వర్షాలు గాలి వానకు లైన్లో పడిపోతే జాగ్రత్తగా వాటిని సరి చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాణిదీప్ ,ాజు టేకు మట్ల, సబ్ ఇంజనీర్స్ , చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశం ప్రారంభం



**పర్వతగిరి:మే 06: (జనం సాక్షి)**వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్మాణం పూర్తి అయిన నూతన ఇందిరమ్మ ఇల్లును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ గ్రామ సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస ,హౌసింగ్ డిఈ, ఏఈచేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహ ప్రవేశాన్నీ ప్రారంబించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇల్లు కట్టించి వారి కళ్ళలో ఆనందం చూడాలని,స్వంత ఇంటి కళ నిజం చేయాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పథకం విజయవంతంగా ముందుకు సాగుతోందనీ,రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు. నూతన గృహ ప్రవేశం చేసిన మాదారపు మంగమ్మ జంపయ్య లకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. తదంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, మాసాడి రాజేశ్వరరావు,జిల్లా కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం శ్రీనివాస్, వడ్లకొండ ప్రసాద్,ముదురకోళ్ల ప్రసాద్,నక్క వెంకటేష్,దాసరి సురేష్,దాసరి శ్రీను,జిల్లా ప్రవీణ్, కారోబార్ మధు లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం

### చిన్నబోయినపల్లిలో 11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

**ఏటూరునాగారం,మే 06(జనంసాక్షి).**ఏజెన్సీ గ్రామాలలో నిరంతర విద్యుత్ సౌకర్యం ఉండేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామంలో రూ 1.46 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సౌకర్యం అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి అనసూయ సీతక్క తెలిపారు. చిన్నబోయినపల్లి 1.46 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఉప విద్యుత్ కేంద్రం అందుబాటులోకి రావడం సంతోషంగా ఉందని ఈ ఉపకేంద్రం ద్వారా సుమారు చుట్టుపక్కల 14 గిరిజన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ ఈ బిక్షపతి, డిఈ నాగేశ్వరరావు స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలి:ఎంపీ గోడం నగేష్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని అదిలాబాద్ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశానికి అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి లు హాజరై మాట్లాడుతూ ఈ నెల 10న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించబడే జనాగ్రహ సభకు పార్టీ శ్రేణులు, అభిమానులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్న నేపథ్యంలో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో విజయం సాధించిందని, ఇది దేశవ్యాప్తంగా ప్రజలు బీజేపీపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి రాష్ట్రాల్లో మొన్న వెలువడిన ఫలితాల్లో కూడా ఘన విజయం సాధించామని, అదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా త్వరలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. మూడవసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారని, తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తెలంగాణలో అధికారంలో లేకపోయినా రాష్ట్రానికి సుమారు 7 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ప్రధానమంత్రి వస్తున్నారని చెప్పారు. తెలంగాణ రైల్వేలకు 95 వేల కోట్ల నిధులు, జాతీయ రహదారులకు వేల కోట్ల రూపాయలు కేటాయించినప్పటికీ, కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేసి, చివరికి ప్రజల విశ్వాసం కోల్పోయిందని వారు విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపన్న, జన్నే మొగిలి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, ఆరో వార్డు కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాడికొండ రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పకృతి ఉగ్రరూపం విలవిలాడుతున్న రైతన్న



**కాటారం మే 6 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని దామరకుంట , దేవరంపల్లి గ్రామాల్లో రాత్రి కురిసిన వడగళ్ల వానతో పకృతి విలయతాండం ఆడినది. విచిత్రమైన అనుకోని సుమారు 12 గంటల ప్రాంతంలో భయంకర గాళ్ళతో వానతో రైతులు ఉక్రిబుక్కిరి అయినారు. కొను గోలు కేంద్రాల్లో నిలువ చేసిన వరి ధాన్యాన్ని చూసుకోవడానికి వర దలు పార్తున్నాయని పరదలు లేచి పోతున్నాయని ఎడబడుతూ పరిగెత్తిన ఫలితం లేకుండా పోయింది . విపరీతమైన గాలితో పరదాలు లేచి ఎక్కడికి కొట్టుకపోయిన పోయినా తర్వాత మెల్లగా వాన స్టార్ట్ అయ్యి తీవ్రత రూపం దాల్చినది. అనుకోని వేళ నిద్రలో ఉన్న రైతన్న ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటి పాలవుతుందని ఆందోళనతో కుటుంబ సభ్యులు అందరూ పరిగెత్తారు. అయినా ఫలితం లేకుండా కొట్టుకపోయినవి . కొను గోలు కేంద్రంలో వరి ధాన్యం కొనడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం అగుపడుతున్నది. వరికోత కోసి 20 రోజులు దాటిన కళ్ళలో నుండి ఒకటి రెండు లారీలు తప్ప వడ్లు ఎగుమతి కాలేదు. దీనిబట్టి ఈ నెలపాటు ఈ వడ్లు తరలించిన వడ్లు పూర్తికావని రైతులు వాపోతున్నారు . ప్రభుత్వం నిదాన వైఖరిని విడనాడి వరి ధాన్యాన్ని తొందరగా మిల్లర్లకు తరలించే ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుతున్నారు . ఎందుకో కానీ రోజూ ఒకటి రెండు లారీలు తప్ప ఎక్కువ సప్లై కావడం లేదు గంగారం, దామరకుంట కల్లాల యందు ఓపెనింగ్ కూడా కాలేదు. కొన్ని సెంటర్లలో రేగుల గూడెం ధన్వాడ గ్రామాల్లో ఓపెనింగ్ అయినప్పటికీ నిదానంగానే సప్లై జరుగుతోంది అధిక ఎండలు వల్ల ఎలాగైనా వడగళ్ల వనలు వస్తాయని వాతావరణ శాఖ తెలుపుతుంది. రైతుకు ఎన్నో అవసరాలు ఉన్నప్పటికీ వడ్ల డబ్బులతో పిల్లల బడి ఫీజులు కట్టవచ్చునని పెండ్లిలకు ఖర్చులను తీర్చవచ్చునని ఆశించి ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్లు చెల్లించకపోవడం వలన విద్యార్థులకు సర్టిఫికెట్లు నిలిపివేసినారు . ఈ పంట చేతికి వచ్చి అమ్మిన తర్వాత చెల్లించవచ్చని ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ కొనుగోలు మందగించి రైతు యొక్క ఆశలు నిరాశ గా మారిపోయి అవకాశం ఉంది . ఏది ఏమైనా పండించిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి రైతుకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు రైతులు కోరుతున్నారు.

## వ్యవసాయ రంగంలో మార్పులకు తొలిమెట్టుగా పంటల మార్పు ఉండాలి




**హనుమకొండ ప్రతినిధి మే 6 (జనం సాక్షి) :**వ్యవసాయ రంగంలో మార్పులకు తొలిమెట్టుగా పంటలు మార్పిడి ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం- వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు రాష్ట్రస్థాయి మెగా రైతు మేళా ఘనంగా జరిగింది. రైతు ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెగా రైతు మేళాకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులు వేలాదిగా తరలివచ్చారు. మెగా రైతు మేళా సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డగా రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో సమగ్ర మార్పులు అవసరమని, పంటల మార్పిడి ద్వారా రైతులు లాభదాయక సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.రాష్ట్రంలో వరి, పత్తి పంటలపై అధిక ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశముందని, ఉద్యాన మరియు వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లాలని అన్నారు. కోతుల బెడదతో అనేక భూములు పాడవుతున్నాయని, చిన్న రైతులకు ఫెన్సింగ్ సబ్సిడీ ప్రతిపాదనను ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను రైతులకు పరిచయం చేయడానికి మెగా రైతు మేళా వేదికగా నిలిచిందని అన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి భూసారాన్ని కాపాడాలని రైతులకు సూచించారు.రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూలి, రైతులు వరి, పత్తి, మొక్కజొన్న పంటలపైనే ఆధారపడకుండా పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఉద్యాన అధికారి అనసూయ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులను తరలిస్తున్న నిందితులను పట్టుకున్న

## ఆత్మకూరు సీఐ సంతోష్




**ఆత్మకూర్, మే 7 (జనం సాక్షి):** కటాక్షపూర్ చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం 09:30 గంటలకు ఒక వాహనం పోలీసుల తనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నింగా వెంటనే సీఐ తన సిబ్బందితో ఆ వాహనాన్ని అడ్డుకొని తనిఖీ చేయగా అందులో 2 ఆవులు, 3 దూడలు, 2 ఎద్దులు 1 గేదె దూడ మొత్తం 8 పశువులు ఉన్నట్లు గుర్తించారు . విచారణ చేయగా నిందితులు ఎటువంటి చెల్లుబాటు అయ్యే పత్రాలు చూపించలేకపోయారు. నిందితుల వివరాలు ఎం.డి. యాసిన్ పాషా, తండ్రి మహబూబ్ పాషా, వయస్సు 22 సంవత్సరాలు, వాహనం నం. టీఎస్ 17టి 4819 డ్రైవర్, మల్లంపల్లి వాసిగా గుర్తించారు.పశువులను తరలిస్తున్నఎం.డి. సలీమ్, తండ్రి సర్వర్, వయస్సు 55 సంవత్సరాలు, నివాసం అలంకేర్, హనుమకొండ నివాసిగా గుర్తించారు.ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసి 84/2026 గా తెలంగాణ గోవధ నిషేధ చట్టం సెక్షన్ 5, 6 ఆర్/ డబ్ల్యు 10 సెక్షన్ 12తో పాటు జంతువుల పట్ల క్రూరత్వ నివారణ చట్టం, 1960లోని సెక్షన్ 11(1)(డి ) కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థాన రిమాండ్‌కు పంపించారు.... మరో వాహనం తనిఖీ చేయగా టి ఎస్ 01 యూ బి 3081 నంబరు గల మరో వాహనం పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే ఆ వాహనాన్ని అడ్డుకొని తనిఖీ చేయగా 13 గేదె దూడలను క్రూరంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.ఎం.డి. తుఫాన్, తండ్రి బుడంశాబ్, వయస్సు 34 సంవత్సరాలు, మల్లంపల్లి నివాసిగా గుర్తించారు. బొక్క సారయ్య, తండ్రి రాజయ్య, వయస్సు 60 సంవత్సరాలు, నివాసం ఎల్కతుర్తి ఇద్దరిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి 85/2026 గా తెలంగాణ గోవధ నిషేధ చట్టం సెక్షన్ 5, 6 ఆర్/ డబ్ల్యు 10 సెక్షన్ 12తో పాటు జంతువుల పట్ల క్రూరత్వ నివారణ చట్టం, 1960లోని సెక్షన్ 11(1)(ఎ) కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు.

# కెటిఆర్. నోరు జాగ్రత్త



**పర్వతగిరి మే 06 : (జనం సాక్షి)** పచ్చకామర్లోనికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు..పది సంవత్సరాలు రాష్ట్రాన్ని నిలువు దోపిడీ చేసిన కేసిఆర్ కేటీఆర్ కుటుంబ సభ్యులు దోచుకున్నట్లు రాష్ట్రని అప్పుల పాలు చేసి మీరు దోచుకున్నట్లు అందరూ దోచుకుంటారనుకోవడం భ్రమ అని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు అన్నారు.రైతులపై కపట ప్రేమ వలకబోస్తు పది సంవత్సరాలు పబ్బం గడుపుకున్న బిఆర్ యస్ పార్టీ కెటిఆర్ కుటుంబం వరంగల్ లో రైతు సంగ్రామ సదస్సు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ సియం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించిన విధంగా ఉన్నాయని అన్నారు.యూరియా కోరత కరెంటు కోతలు అని పచ్చి అబద్ధాలు చెబుతున్న కేటిఆర్ ప్రస్తుతం కల్లాల్లో ఉన్న మొక్కజొన్నలు వడ్లు రాశు లు కనబడటం లేదా...? లేక నీ ఫాం హౌస్ లో పండించి పంపించావా..? అని ఎద్దేవా చేశారు.దరిద్రపు గోట్టు బిఆర్ యస్ పార్టీ అధికారంలో నుండి పొయినాకే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణా రాష్ట్రంలో రైతులు ఎక్కువ పంట పండిస్తున్నారని అన్నారు. ఇటీవల సొంత చెల్లిని కుటుంబం నుండి వెళివేస్తే తానే సొంతంగా పార్టీ పెట్టి ప్రత్యక్షంగానే తెలంగాణ రాష్ట్రాన్ని తండ్రి, కోడుకు,బావే..ముంచారని బఆరోపిస్తుంటే సరైన సమాధానం చెప్పలేక దిక్కుతోచక మతి భ్రమించి వరంగల్ కు వచ్చి రైతులపై సవతి తల్లి ప్రేమ చూపెట్టడం దారుణం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కానీ వరంగల్ జిల్లా మంత్రులను పై కాని అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు చూస్తూ ఊరుకోరని కేటీఆర్ నాలుక చిరుతారని అన్నారు.ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి అబద్ధాలు పుండాకోరు ముచట్లు మానుకోవాలని లేదంటే ప్రజలు కూడా గట్టి సమాధానం చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ సోనియాకు జై అంటే డబ్బులు రాలుతాయా మంత్రి కొండా సురేఖ చెప్పాలే

## జాడి రామరాజు నేత.



**ములుగు ప్రతినిధి,మే 06(జనంసాక్షి).**ములుగు జిల్లా కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జాడి రామరాజు నేత మాట్లాడుతూ హన్మకొండ లో జరుగుతున్నా రైతు మేళా లో జై శ్రీరామ్ అంటే డబ్బులు రాలుతాయా అని మాట్లాడి హిందువుల మనో భావాలను కించపరిచే విదంగా మాట్లాడితే బాగుండదని అన్నారు. అదేవిదంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ సోనియా జై అంటే డబ్బులు రాలుతున్నాయా లేదా కొండా సురేఖ చెప్పాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన రైతు మేళాకు వచ్చి రైతులకు ఇచ్చే పని ముట్లను సబ్సిడీ గురించి అహగాహన సదస్సు నిర్వహించడం మంచిదే కానీ వచ్చిన రైతులకు కాంగ్రెస్ నాయకులు ఏమి సందేశం ఇస్తున్నారో కాంగ్రెస్ నాయకులకు తెల్వక నోటికి వచ్చింది మాట్లాడమే మంత్రి ఉద్దేశం అనుకుంటూ ఉన్నారని అన్నారు. అదేవిదంగా దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి గా మాట్లాడే ముందు అలోచించి మాట్లాడాలి కానీ అహంకారం తో నైతిక విలువలు లేకుండా మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ ని హిందువులు భూష్టాపీతం చేస్తారని అన్నారు. భారత దేశ ప్రధాన మంత్రి తెలంగాణ కు రావడన్ని కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ మంత్రులు జీర్ణించుకోలేక పోవడం బాధాకరం అన్నారు. బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్రం లో గల్లీ గల్లీ కి రోడ్లు స్మశాన వాటిక లు మహిళ లకి ఉజ్వలా గ్యాస్ రైతులకు సంత్సరానికి 8000రూపాయలు ఇచ్చిన చరిత్ర బీజేపీ ప్రభుత్వం దే అన్నారు. కాంగ్రెస్ నాయకులు అధికారం లోకి రావడానికి మహిళ లకి 2500రూపాయలు తులం బంగారం నిరుద్యోగ భృతి 4016 రూపాయలు ఇచ్చిన చరిత్ర ఉన్నదా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఢిల్లీ వెళ్లి దేశ ప్రధాన మంత్రి ని కలువకుండా ఆదేశాలు జారీ చేసే అధికారం మహేష్ కుమార్ గౌడ్ కు మంత్రులకు ఎమ్మెల్యే లకు ఉన్నదా అన్నారు. కాంగ్రెస్ నాయకులకు మంత్రులు అవినీతి అక్రమాలు చెయ్యడం తప్పా అభివృద్ధి ఎక్కడ చేశారో చూపిస్తారా అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి ఉచితంగా బియ్యం పీఎం విశ్వకర్మ లోన్స్ ముద్ర లోన్స్ ఇచ్చిన చరిత్ర బీజేపీ ప్రభుత్వం దే అన్నారు. ఇప్పటికైనా కొండా సురేఖ లాంటి మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ భూస్థాపీతం హిందువులే చేస్తారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.

# రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు

## పర్యావరణ పరిరక్షణతో పాటు భూసారం కాపాడాలి



**మే 7 (జనం సాక్షి):**ఎల్కతుర్తి మండలములోని వివిధ గ్రామాల లోని రైతులు తమ పంటలోని పండిన ఇతర అవశేషాలను కాల్చవద్దని సూచనలు ఇచ్చా రు ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఆఫీసర్ రాజకు మార్ మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి, రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని మండలంలో మొక్కజొన్న పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించ బడుతున్నా యని తెలిపారు. పంట అవశేషాలను కాల్చినపుడు కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని, దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు.అలాగే, పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్, పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని, దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి, దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుండా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం, పశుగ్రాసంగా వినియోగించడం, మల్చింగ్ పద్ధతులు అనుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని ఏవో రాజ్ కుమార్ ఏఈ ఓ. చశీదు తిరుపతి రైతులతో విజ్ఞప్తి చేశారు.

# మక్కాల కొనుగోళ్లు వేగవంతం చెయ్యాలి

## జాయింట్ కలెక్టర్. ఎన్ .రవి



**జనం సాక్షి 6ఎల్కతుర్తి** మండల కేంద్రానికి శనివారం రోజున స్థానిక సహకార సంఘంలో మక్కా రైతులతో మాట్లాడారు వారి వెంట మార్కెట్ కమిటీ చైర్మెన్ సుఖినే సంతాజీ ఉన్నారూ వారి నీ ఉద్దేశించి మాట్లాడారు సొసైటీ నుండి దాదాపుగా 5444 క్వింటాల మక్కలు వెళ్ళాయి ఇంకా దాదాపుగా 3లారీల మక్కాలు లోడ్ కు సిద్ధంగా ఉన్నాయని అన్నారు మక్కులు లోడ్ చేయుటకు ఎందుకు జాప్యం చేస్తున్నారని సొసైటీ సంఘం సీ ఓ తిరుపతితో అన్నారు జేసీ తో రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం ఎకరాకు 25 క్వింటాల్ వరకే పరిమితం ఉంచిందని కానీ ఎకరంలో 30 నుండి 35 క్వింటాళ్ల వరకు పండించమానీ వాటి పరిస్థి ఎందని రైతు అనగా వంచే నెలలో ఎకరానికి మక్కల క్వింటాలు పెంచే ఆలోచనలో ప్రభుత్వం ఉందని జేసీ సమాధానం చెప్పారు మక్కలతో పాటు వడ్లు మక్కలను త్వరగా లోడ్ చేయించి కాంటాలు ఏర్పాటు చేయాలని రైతులతో అధికారులతో అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజీ. సొసైటీ బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్ స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ సొసైటీ బ్యాంక్ సి ఓ తిరుపతి అకౌంటెంట్ సురేష్ ఆర్ ఐ సదానందం రైతులు పాల్గొన్నారు

# డిజిటల్ భూముల సర్వే కేంద్రం ప్రారంభం



**చెన్నారావుపేట, మే 6 ( జనం సాక్షి ):** డిజిటల్ భూముల సర్వే కేంద్రాన్ని చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ కాలనీలో బుధవారం ప్రారంభించారు. రుద్ర డిజిటల్ ల్యాండ్ సర్వేయర్స్, కన్సల్టెన్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఖాదర్ పేట గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజిటల్ ల్యాండ్ సర్వేయర్ కేంద్రాన్ని గ్రామాలలోని రైతులు, ప్రజలు తమ భూముల కొలతల కోసం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ఆథరైజ్డ్ లైసెన్స్ సర్వేయర్లు బొల్లెపెల్లి శ్రీధర్, సిదిమిళ్ళ ప్రదీప్, పెంతల విష్ణు, ధరంసోత్ కిరణ్, హోమియోపతి డాక్టర్ బొల్లెపెల్లి కులకర్ణి, పెండ్లి రాజేందర్, సూర కార్తీక్, రాయరాకుల శ్రీకాంత్, పరికిరాల రాజు, పడిదం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సకాలంలో రుణాలు చెల్లించాలి



బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి)రైతులు సకాలంలో రుణాలు చెల్లించి పావలా వడ్డీకి అర్హత సాధించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి మండలంలోని కన్నాల రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, బ్యాంకు అధికారులతో రైతులకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ రైతులు క్రాప్ లోన్లు సకాలంలో తీసుకొని సకాలంలో తిరిగి చెల్లించాలని, చాలా మంది రైతులు సకాలం లో చెల్లించపోవడంతో వడ్డీ కట్టాల్సి వస్తుందని అన్నారు. సమయం లోపు కట్టి వడ్డీ మఫీ పొందాలని అన్నారు. మార్కెట్ సెక్రెటరీ భాస్కర్ కిసాన్ కాపాస్ ఆప్ గురించి వివరించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా పథకాలను రైతులకు వివరించారు. వ్యవసాయం అధికారి సుద్దాల ప్రేమకుమార్ మాట్లాడుతూ రైతులు బ్యాంకింగ్ సేవలను, మార్కెటింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకర్లు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కోరారు. కన్నాల సర్పంచ్ నాతరి మల్లమ్మ మాట్లాడుతూ బ్యాంకర్లు రైతులకు పంట కాలానికి ముందస్తుగా పంట రుణాలు ఇవ్వాలని, రైతులు పాత రుణాలు త్వరగా చెల్లించి కొత్త రుణాలు పొందాలన్నారు. అంకుశం ఉపసర్పంచ్ భాను చందర్ మాట్లాడుతూ బ్యాంకు ద్వారా రైతులకు రెన్యువల్ రిమైండర్ మెసేజ్ పంపాలని కోరారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి ఉద్యానవన అధికారి అర్చన ఖఓఖ శాస్త్రవేత్త సద్వి, ఏఈఓ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతుల కళ్ళలో కన్నీరు



బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి)బెల్లంపల్లి నియో జకవర్గంలో మంగళవారం రాత్రి అకస్మాత్తుగా కురిసిన ఈదురు గాలులతో కూడిన వర్షం ఎండల తీవ్రత నుంచి ఉపశమనం ఇవ్వడం పక్కన పెడితే భారీ నష్టాన్ని మిగిల్చింది. అకాల వర్షం నుంచి పంటలను కాపాడుకునే క్రమంలో రైతులు అష్టకష్టాలు పడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ళముందే తడిసిపోవడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరవుతున్నారు. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం దంచి కొట్టింది. కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. అటు మామిడి రైతులను సైతం అకాల వర్షం, గాలి దుమారం తీవ్ర నష్టాన్ని తెచ్చాయి. అసలే దిగుబడి లేదు, ఆపై యుద్ధం వల్ల ఎగుమతి లేక ధరలు పాతాలానికి తాకాయి. ఉన్న కొంచం మామిడి పంట అయిన ఏమైనా కొంచంలో కొంచమైనా నష్టాలను పూడుస్తుందనుకుంటే ఉన్న మొత్తం నేలరాలి మరింత నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో రైతులకు పంటనష్టం వాటిల్లిందని, తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పల్లెలను అభివృద్ధి చేసుకోవాలి



కాసిపేట మే 6 (జనం సాక్షి )పల్లెలను అభివృద్ధి పథంలో నడిచేలా పాలకులు పని చేయాలనీ అదనపు కలెక్టర్ చంద్రయ్య అన్నారు. బుధవారం కాసిపేట్ మండలం లోని గట్రావుపల్లి గ్రామ పంచాయతీ సాలేగూడ, గొండ్వానా పంచాయతీ రాయి సెంటర్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీ పి. చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు సందర్శించారు. ముందుగా డోలు వాయిద్యాల నడుమ స్వాగతం పలికారు. కుంరం భీమ్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాయి సెంటర్ కమిటీ సభ్యులతో మరియు గ్రామస్థులతో ముఖా ముఖి చర్చిందడం జరిగింది. రాయి సెంటర్ విది విధానాలు, ఉపాధి హామీ కూలీలతో, మాట్లాడటం జరిగింది. పలు సమస్య ల పై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తాటిగూడెం గ్రామపంచాయతీ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, ఎంపీఓ షేక్ సప్దార్ ఆలీ , గ్రామ స్థానిక సర్పంచ్ గంగు భాయ్, , పంచాయతీ కార్యదర్శి తనుజ, గ్రామస్తులు, రాయి సెంటర్ కమిటీ సభ్యులు, మహిళలు, యువత అందరు పాల్గొన్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

## రాస్తారోకోలో సిపిఐ నాయకులు



బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి)వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపు, కొరతతో కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి నడ్డి విరుస్తుందని సిపిఐ నాయకులు ఆరోపించారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద గ్యాస్ ధరల పెంపు, పెట్రోల్, డీజిల్ కొరతకు నిరసనగా రాస్తారోకో చేపట్టారు. ఈసందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ అధిక ధరలు కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో పంట కోతల సమయంలో డీజిల్ లేకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా, కొరతలేదని పాలకులు ప్రకటిస్తున్నప్పటికీ ఆచరణలో ఇబ్బందులను పట్టించుకోవడం లేదన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే కేంద్ర ప్రభుత్వం వాణిజ్య సిలిండర్ల ధరలను రూపాయలు 993 పెంచడంతో 3100కు చేరుకుందని, సామాన్య ప్రజలు డీజిల్ పెట్రోల్ మీద లీటరుకు 5 రూపాయలు, గృహ అవసరాల గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు ప్రతిపాదనలు పంపించాయని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాద విధానాలను మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం, యుద్ధం కంటే ముందు బ్యారెల్ ముడి చమురు ధర 72 డాలర్లు ఉంటే ఇప్పుడు 126 డాలర్లకు చేరుకుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలతో హోటల్లు, రెస్టారెంట్లు, చిన్న పెద్ద ఆహార వ్యాపారాల మీద ప్రభావం పడుతుందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచినట్లయితే నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం పెరుగుతుందని, విమానయాన సంస్థలు ప్రస్తుతం పెరిగిన ఇంధన ధరలకు అనుగుణంగా విమాన చార్జీలు పెంచాలని కేంద్రాన్ని కోరుతున్నాయన్నారు. అమెరికా ఇరాన్ యుద్ధం వల్ల దేశానికి ఎలాంటి ప్రమాదం లేదని, చమురు గ్యాస్ నిలువలు ఉన్నాయని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్యాస్ ధరలు పెంచుతున్నట్లు అని ప్రశ్నించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని, డీజిల్ కొరతలను తగ్గించాలను, ఆయిల్ కంపెనీల ప్రతిపాదనలు ఆమోదించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా సమితి సభ్యులు డిఆర్ శ్రీధర్, కొంకుల రాజేష్, రత్నం రాజం, మేకల రాజేశం, సీనియర్ నాయకులు జూపాక కొమురయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు బొంతల కళారాణి, కాసిపేట స్వర్ణలత, పట్టణ కార్యవర్గ సభ్యులు బొంకూర్ రామచందర్, ఉప్పుల శంకర్, కే తిరుపతి, ఆంధ్రుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వీడాలి



బెల్లంపల్లి, మే 6, (జనం సాక్షి)వరిధాన్యం కొనుగో లులో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని ఎంసిపిఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ అన్నా రు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలని, వరిధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సకాలంలో కొనుగోలు పూర్తి చేస్తే రైతులకు దారుణం జరిగేది కాదని అన్నారు. వరిధాన్యం కొనుగోలు చేయకపోవడంతో, అకాల వర్షం వల్ల పంటను కాపాడు కుందాం అని వెళ్ళిన లక్షెట్ పేట మండలంలో రైతులు చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. ప్రమాదంలో చనిపోయిన గండారపు వెంకటేష్, తనుగుల అభిరామ్, విలికీల లచ్చన్న, తనుగుల నాగరా జుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించాలని, చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గం లక్ష్మీ, రాజ్ కుమార్, సబ్బని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన మే పుష్పం



నిర్మల్ మే 6, జనం సాక్షి:నిర్మల్ పట్టణశిలోని స్థానిక బాగులవాడ కు చెందిన న్యాయవాది ఓడ్నమ్ మధుకర్ ఇంట్లో అరుదుగా పూసే మే పుష్పం (ఫుట్ బాల్ లిల్లీ)వికసించింది. ఈ పుష్పం ఒక పెద్ద ఎర్రటి బంతిలా కనిపిస్తుంది. ఒక్కో పుష్పగుచ్ఛంలో వందలాది చిన్న చిన్న పూలు ఉంటాయి. ఇది సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే, సాధారణంగా వేసవి చివరలో లేదా మొదటి వర్షాలు పడే సమయంలో (మే నెలలో) వికసిస్తుంది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. ఈ పుష్పం స్థానికులకు కనువిందు చేస్తోంది.

# కుబీర్‌లో ముమ్మరంగా పారిశుధ్య పనులు



కుబీర్, మే 06, (జనం సాక్షి): కుబీర్ మండల కేంద్రంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కల గకుండా గ్రామ పం చాయతీ ఆధ్వర్యంలో వీధులు, మురికి కాలు వలను శుభ్రం చేయిస్తు న్నారు. ఈ పనులను పంచాయతీ కార్యదర్శి మాధవ్ బుధవారం కాలనీల్లో స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు, ఇబ్బందులు కలగకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను మురికి కాలువల్లో పడేయడం వల్ల నీరు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ప్రజలందరూ బాధ్యతగా చెత్తను పంచాయతీ చెత్త సేకరణ వాహనాల్లోనే వేయాలని, కాలువల్లో పడేయకూడదని ఆయన సూచించారు. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యంగా ఉంచడంలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

# బాధ్యతలు చేపట్టిన చెన్నారావుపేట సొసైటీ పాలకవర్గం



చెన్నారావుపేట, మే 6 ( జనం సాక్షి): చెన్నారావుపేట సొసైటీ పాలకవర్గం బుధవారం బాధ్యతలను చేపట్టింది. సహకార శాఖ స్పెషల్ కమిషనర్, సహకార శాఖ తెలంగాణ రిజిస్ట్రార్, జిల్లా సహకార శాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు చెన్నారావుపేట సొసైటీ పర్సన్ ఇన్చార్జి అధ్యక్షులుగా చింతకింది వంశీకృష్ణ ఆధ్వర్యంలో బాధ్యతలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జంగిలి బాబు, జున్ను తుల రమాదేవి, కంచ కోమల, మజ్జిగ రాంబాబు, మంచాల సరిత, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, ఎద్ల మంజుల, గూళ్ళ కవిత, ఇస్లావత్ గోపిలు, సొసైటీ సీఈఓ చిట్టె రవి, పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కృషి చేస్తా

## పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్



**తొర్రూరు మే 6 (జనం సాక్షి):** రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. హైకోర్టు ఆదేశానుసారం పిఏసిఎస్ పాలకవర్గాలను పునరుద్ధరించిన నేపథ్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు .బాధ్యతలు స్వీకరించిన ఆయనను డైరెక్టర్లు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూరైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు. మండలంలోని తొర్రూరు పెద్దవంగర మండలాల్లో 31 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, తొర్రూరు, సోమారం గ్రామాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇప్పటివరకు 1.9 లక్షల క్వింటాళ్ల ధాన్యం కాంటా అయిందని, 31 వేల క్వింటాళ్ల ధాన్యం తరలించినట్లు తెలిపారు. రైతులకు అకాల వర్షాల భయం ఉందని, రైతులు అధైర్య పడవద్దని, పిఏసిఎస్ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు. రవాణా సమస్యను అధిగమిస్తామని, కాంటా అయిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లుకు తరలించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామ సర్పంచులు సహకరించాలని కోరారు. త్రాగునీరు, ఇతర చిన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు సహకరించాలని తెలిపారు. రైతు పక్షపాతిగా వ్యవహరిస్తానని, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు జక్కుల పాపిరెడ్డి, వల్లపు లింగయ్య, అనపురం రవి, యనమల ప్రమీల, సర్పంచులు కొమురవెల్లి లింగమూర్తి, నలుగురి రామలింగం, సహదేవ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుమాముల మార్కెట్లో రైతు వారోత్సవాలు



**వరంగల్ ప్రతినిధి, మే 6(జనం సాక్షి);**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఏనుమాముల మార్కెట్ యార్డులో రైతు వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. బుధవారం "రైతు వారోత్సవాలలో భాగంగా వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటలు ముఖ్యంగా కాటన్ మేజ్, చిల్లి, ప్యాడి ఈ నాలుగు పంటలు తెలంగాణలో విరివిగా పడుతుందని, అట్టి పంటలను మనము మార్కెటింగ్ ద్వారా ఎక్స్పోర్ట్ చేసే అవకాశాలు చాలా ఉన్నాయని ముఖ్యంగా కాటన్ చూసినట్లయితే కాటన్ కి విదేశాల్లో విపరీతమైన ధర పలుకుతుందని, ఈ పంటను నాణ్యతగా మనం ప్యాక్ చేసేందుకు అన్ని బ్యాగులు కాకుండా ప్రత్యేక ప్యాకింగ్ లో చేసినట్లయితే మరింతగా నాణ్యత పెరుగుతుందని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు మార్కెటింగ్, నిల్వ, ధరల సమాచారం, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందేందుకు మార్కెట్ యార్డ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు.అలాగే రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఫ్పీూ) ద్వారా రైతులు మరింత లాభాలు పొందవచ్చని తెలియజేశారు.మార్కెట్‌లో ఉన్న గిడ్డంగులు, తూకం సదుపాయాలు, బ్యాంకింగ్ సేవలు, ఎఫ్‌పీవోలు, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.రైతులు తమ పంటలను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ అదరపు సంచాలకులు ఆర్ లక్ష్మణు డు హైదరాబాదు నుంచి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాదు ఆర్ లక్ష్మణుడు, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, లీడర్ బ్యాంక్ అధికారులు రాజు,ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం,గ్రేట్. 2 కార్యదర్శి ఎస్.రాము, అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ వరంగల్ గారు మాడూరి వేద ప్రకాష్, సంబంధిత అధికారులు వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిచి ముద్దయిన ధాన్యం

## ప్రభుత్వం ధాన్యం కటింగ్ లేకుండా రైస్ మిల్లులకు రవాణా చేయాలి



**మహదేవపూర్ : మే 6( జనంసాక్షి)** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యం రాత్రి కురిసిన అకాల వర్షం తడిసి ముద్దయిందని రైతులు నష్టపోకుండా కటింగ్ లేకుండా సంబంధిత అధికారులు రవాణా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరినారు. మంగళవారం రాత్రి కురిసిన ఆకాలవర్షానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన వరి ధాన్యాన్ని సుమారు 1000 కింటెన్లు వడ్లు నీటిలో మునిగి పోయినవని తడిసిన వడ్లను కొనుగోలు కేంద్రానికి సంబంధిత అధికారులు వచ్చి తక్షణమే పరిశీలించి తరలించాలని రైతులు తన గోలును వెల్లడించారు.అలాగే సంబంధిత జిల్లా అధికారులు సివిల్ సప్లై అధికారులు. రైతులకు నష్టము జరగకుండా రైస్ మిల్లులో కోత విధించకుండా లారీ కాంట్రాక్టర్లు రైతులకు ఇబ్బంది కాకుండా లారీలను అందుబాటులో ఉంచి ధాన్యాన్ని ట్రాన్స్పోర్ట్ చేయాలని రైతుల ప్రభుత్వానికోరినారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో నింపిన సంచులు కుట్టడానికి సుతిలి దబ్బనాలు ప్రభుత్వం ఇవ్వకుండా రైతులు తీసుకువచ్చి ఇస్తేనే సంచులు కుట్టుతున్నారని ప్రభుత్వమే సహకరించాలని రైతుల కోరినారు.

# లాడ్జ్ యజమానులు నిబంధనలు పాటించాలి

## డీఎస్పీ సంపత్ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**లాడ్జ్ యజమానులు నిబంధనలు పాటించాలని డీఎస్పీ సంపత్ రావు అన్నారు. భూపాలపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో ఉన్న అన్ని లాడ్జ్ యజమానులకు భద్రతా పరమైన సూచనలు చేశారు. పట్టణ భద్రత, ప్రజల రక్షణ దృష్ట్యా ప్రతి లాడ్జ్ యజమాని కచ్చితంగా కస్టమర్ల పూర్తి వివరాలను నమోదు చేయాలని చెప్పారు. రూమ్ ఇవ్వడానికి ముందు వారి పేరు, చిరునామా, ఆధార్ కార్డు వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రం, సెల్ ఫోన్ నెంబర్ నమోదు చేయడంతో పాటు వారు ఏ పని నిమిత్తం వచ్చారో కూడా తెలుసుకోవాలని తెలిపారు. ప్రతి లాడ్జ్‌లో సరిపడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి సక్రమంగా పనిచేసేలా చూడాలని, రిజిస్టర్, సీసీ కెమెరా ఫుటేజ్‌ను అవసరమైనప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.అనుమానాస్పద వ్యక్తులు లాడ్జ్‌లో దిగినట్లయితే లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలియజేశారు.విదేశీయులు లాడ్జ్‌లో దిగిన పక్షంలో సంబంధిత నియమాల ప్రకారం వారి వివరాలను నమోదు చేసి పోలీసులకు తెలియజేయాలని, ఒకే ఐడీపై ఎక్కువ మందికి రూమ్ ఇవ్వకుండా ప్రతి వ్యక్తి వివరాలు వేరువేరుగా నమోదు చేయాలని సూచించారు. లాడ్జ్‌లో ఎటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు జరగకుండా యజమానులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నియమాలను పాటించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి పట్టణ సీఐ డి. నరేష్ కుమార్, భూపాలపల్లి పట్టణ ఎస్సై ఎం. సాంబమూర్తి పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు: సమగ్ర సాగుకు మార్గదర్శనం



**రెబ్బెన, మే 06 (జనంసాక్షి)** :రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డాక్టర్ బి. రాజశేఖర్ విస్తరణ శాస్త్రవేత్త , డాక్టర్ దేవా అనిల్ పంటల ఉత్పత్తి శాస్త్రవేత్త పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు అందించారు.ఈ సందర్భంగా యూరియా వినియోగం తగ్గింపు, సమతుల్య ఎరువుల వినియోగం, వ్యవసాయ రసాయనాల సముచిత ఉపయోగం, పంట వైవిధ్యం, మార్కెట్‌కు అనుగుణంగా వరి రకాల ఎంపిక, నీటి ఆదా పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్. జగదీశ్, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ శివకుమార్, చిరంజీవి తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# రాంపూర్‌లో అక్రమ ఇసుకపై దాడి- ఇసుక కుప్పలు స్వాధీన పరచుకున్న అధికారులు

**రెబ్బెన, మే 06 (జనం సాక్షి ):**కొమరం భీమ్ జిల్లా రెబ్బెన మండలం రాంపూర్ గ్రామ శివారులోని మార్కెట్ యార్డు సమీపంలో బుధవారం అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కుప్పలను అధికారులు సీజ్ చేశారు. సమాచారం అందుకున్న ఆర్ఓఐ సౌమ్య, జీపీవో రవి సంఘటన స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. అనుమతులు లేకుండా నిల్వ చేసిన ఇసుకను గుర్తించి వెంటనే స్వాధీనం చేసుకున్నారు.గ్రామ ఉపసర్పంచ్ చాపిడి పురుషోత్తం, చల్లూరి మాధవ్ ఆధ్వర్యంలో ఇసుక కుప్పలను సీజ్ చేసి, తదుపరి చర్యలకు సిద్ధం చేశారు. అక్రమంగా ఇసుక నిల్వలు, రవాణాపై ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# రైతును రాజును చేయాలన్నదే మా సంకల్పం

115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతిపాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు. నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదీరిన అనంతరం గ్రామాలలోని సమస్యలను పరిష్కరించడం కోసం నిధులు కేటాయిస్తున్నామని, గ్రామసభల ఆమోదం ద్వారానే ప్రజలకు అవసరమయ్యే అభివృద్ధి పనులకు నిధులను వెచ్చించాలని అన్నారు. ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదుదారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నూతన పెన్షన్ల మంజూరు, అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తున్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తున్నామని, రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ మాసంలో నూతన పెన్షన్లను అందించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తుందని స్పష్టం చేశారు. అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించే విధంగా విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. అడవులను కాపాడే బాధ్యత అందరిపై ఉందని రాష్ట్రంలోనే అధిక అటవీ విస్తీర్ణంలో ములుగు జిల్లా ప్రథమ స్థానంలో ఉందని తెలిపారు. పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ప్రథమ స్థానంలో రావడం గర్వకారణంగా ఉందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, కృషి చేసిన ఉపాధ్యాయులను అధికారులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చని సూచించారు. అధికారులు సమన్వయంతో శక్తి వంచనతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించడానికి కృషి చేయాలన్నారు. అనంతరం పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి 589/600 అత్యధిక మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఏటూరు నాగారం జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన కోరం కున్నత్ కృష్ణ అనే విద్యార్థిని మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. జిల్లాలోని అన్ని మండలాల యంసిసి కేంద్రాలకు స్వచ్ఛభారత్ మిషన్ నిదుల ద్వారా 10 కంప్యూటర్లు, స్కానర్, ప్రింటర్ లను, ఏటూరు నాగారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, కొండాయి సర్పంచ్ ఆలం మానస, చిన్నబోయినపల్లి, షా పల్లి సర్పంచులు జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఐక్యంగా ఉంటేనే లాభసాటి వ్యవసాయం

ఃఉంటే ఒకరి ఆలోచన మరొకరికి పంచే అవకాశం ఉంటుందని, ఇలాంటి పరిస్థితులకనుగుణంగా వ్యవసాయం చేస్తే అందరికీ ప్రయోజనం ఉంటుందన్నారు. రైతు శక్తి ఎంతో గొప్పదని, రైతుల ఐక్యతతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు. సహకార సంఘాల బలోపేతం, రైతుల ఐక్యత, ఎఫ్‌పీఓల ద్వారా సమిష్టి మార్కెటింగ్, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వినియోగం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, చెల్పూర్ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కౌన్సిల్‌లో 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం

వరద ముప్పు తగ్గించేందుకు కీలక ప్రాజెక్ట్. చౌరస్తా నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ, నాలాల అభివృద్ధి జరిగిందన్నారు.వరంగల్, హన్మకొండ, కాజీపేట సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు.దేశ విదేశాల ప్రతినిధులు వరంగల్ అభివృద్ధిని ప్రశంసించడం గర్వకారణం.ప్రజల విశ్వాసమే మా బలం... వరంగల్ అభివృద్ధే మా లక్ష్యం. ఇంకా మెరుగైన నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తాము." అన్నారు. సర్వసభ్య సమావేశం లో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కే ఆర్ నాగరాజు డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



## వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు

**రామకృష్ణాపూర్, మే 06(జనంసాక్షి):** తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు క్యాతనపల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో చలివేంద్రములు ప్రారంభించబడ్డాయి. రాజీవ్ చౌక్, సూపర్ బజార్, ఏ-జోన్ రామాలయం, రైల్వే స్టేషన్, అమ్మ గార్డెన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రములను చైర్‌పర్సన్ డా. గొడెసెల సంధ్యారాణి-రాజారమేష్ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు ఈ చలివేంద్రములలో అందిస్తున్న స్వచ్ఛమైన త్రాగునీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎ. మారుతి ప్రసాద్, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, కౌన్సిలర్లు, ఇంచార్జ్ మేనేజర్ కె. సతీష్, ఏ.ఈ ఆశ్రిత్, అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ రూరల్, మే 6 (జనంసాక్షి) :** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ను, కోర్టు కార్యాలయంలో పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సమావేశమయ్యి పలు అంశాలపై చర్చించారు.



## నేడు రాచాపూర్‌లో పెద్దమ్మ తల్లి జాతర



**లక్ష్మణ చందా, మే 6 (జనం సాక్షి) :** లక్ష్మణ చందా మండలంలోని రాచాపూర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి ఐదవ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నేడు శ్రీ పెద్దమ్మ తల్లి జాతర, పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం జరగనుంది. గత నాలుగు రోజుల నుండి జరుగుతున్న ఈ వార్షికోత్సవాల లో రెండు రోజులపాటు జోగు తిరగడం, బుధవారం రోజున శ్రీ మహాలక్ష్మి పోచమ్మ, ముత్యాలమ్మ, పెద్దమ్మ లకు కొత్త కుండ లో బోనం వండి బైండ్ల వారే నృత్యాలతో, ఆటపాటలతో సందడి చేస్తూ ఈ దేవతలకు సమర్పించి మొక్కలు చెల్లించు కోవడం జరిగింది. ప్రతి ఇంటి ఆడబిడ్డలు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది. నేడు శ్రీ పెద్దమ్మ దేవుని జాతర మరియు పెద్దిరాజుల కళ్యాణం ఉండటంతో అంగరంగ వైభవంగా జరగనుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని గ్రామ పెద్దలు మరియు పెద్దమనుషులు తెలియజేశారు. అలాగే ప్రతి భక్తులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ అభిలాష అభినవ్ ముద్ర

### జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం



**నిర్మల్ బ్యూరో, మే06 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా విశేష సేవలందించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్‌కు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పరిపాలనలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భావోద్వేగానికి లోనయ్యారు. నిర్మల్ జిల్లాలో పనిచేయడం తనకు ఒక మధురమైన అనుభవమని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారి, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. "టీమ్‌వర్క్‌తోనే మనం లక్ష్యాలను సాధించగలిగాం. నిర్మల్ ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ గుర్తుంటాయి. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు," అని తెలిపారు. అనంతరం అధికారులు ఆమెకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత



**బెల్లంపల్లి, మే 6, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాళోజి శాఖ గ్రంథాలయానికి ఎస్సి, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్ కాంపిటేటివ్ పుస్తకాలు అందజేశారు. ఇటీవల ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన సందర్భంలో కాంపిటేటివ్ ప్రిపేరవుతున్న విద్యార్థులు పుస్తకాలు అడగటంతో ఆయన కాంపిటేటర్లకు అప్డేట్ వర్షన్ కాంపిటేటివ్ పుస్తకాలను అందజేశారు. విద్యార్థులు కోరిక మేరకు తగిన పుస్తకాలను తెప్పించి గ్రంథాలయానికి డొనేట్ చేశారు. విద్యార్థులు పట్టుదలతో అభ్యసించి లక్ష్యాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణిగుంట్ల ప్రవీణ్ కోరారు. అప్డేట్ వెర్షన్ కాంపిటెటివ్ బుక్స్ అందజేయడం పట్ల గ్రంథాలయంలో ఉచితంగా స్టడీ చేస్తున్న విద్యార్థులు ప్రవీణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సహకార సంఘాలను నామినేటెడ్ పద్ధతిలో ఎన్నుకోవాలని చూడడం సరైనది కాదు

### సహకార సూత్రాలకు అనుగుణంగా ఎన్నికలు జరిపించాలి....

### చెన్నారావుపేట సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి...



**చెన్నారావుపేట, మే 6( జనం సాక్షి):** సహకార సంఘాల పాలకవర్గాలను ప్రభుత్వం నామినేట్ పద్ధతిలో ఎన్నుకోవాలని చూడడం సరైనది కాదని సిపిఐ చెన్నారావుపేట మండల కార్యదర్శి పత్తి అనంతరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాలకు కాలపరమితి అయిపోయినా కూడా ఇప్పటివరకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గములను ప్రభుత్వం నామినేట్ చేయాలని చూడడం సహకార వ్యవస్థను దెబ్బ తీయడమేనని అన్నారు.సహకార సంఘాలలో ప్రజల డబ్బులతో నిర్వహించే సహకార వ్యవస్థను నామినేట్ వ్యవస్థ ద్వారా అధికార పక్ష నాయకులకు అప్పజెప్పాలని చూడడం సరైన నిర్ణయం కాదని అన్నారు. సహకార సంఘాలలో రైతులకు రుణమాఫీ 50 శాతం కూడా మాఫీ కాలేదని తెలిపారు. సహకార సంఘం ఎన్నికలు జరిగితే రైతుల ఆగ్రహం చూడ వలసి వస్తుందని ప్రభుత్వం భయపడి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.సహకారం సహకార వ్యవస్థలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరపకపోవడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థను కించపరచడమేనన్నారు.సహకార సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతి ప్రకారం సహకార సూత్రాలకు అనుగుణంగా ఎన్నికలు జరిపి సహకార వ్యవస్థను కాపాడాలని అయన కోరారు.

# జిల్లా వ్యాప్తంగా 41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు

**జాకారంలో 3.76 కోట్లతో నిర్మించిన 11 కె.వి. ఉప కేంద్రం ప్రారంభం**

**మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, మే 06(జనంసాక్షి) :** జిల్లా వ్యాప్తంగా నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.41 కోట్ల నిధులతో 12 విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటికే 3 ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాగా, మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల నిర్మాణ పనులలో ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఎస్ఈ బిక్షపతి, డీఈ నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ ఈస్ట్, మే 06 (జనం సాక్షి) :** బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయం కోసం జనరల్ ఫండ్ నిధులు రూ.29 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న స్టాల్స్ తో పాటు, బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.95 లక్షల అంచనా వ్యయం తో ఇండోర్ స్టేడియం సమీపం లో నిర్మించనున్న స్విమ్మింగ్ ఫూల్ నిర్మాణ పనులకు లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ గుండు సుధారాణి.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలి

**బిజెపి మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్...**



**చెన్నారావుపేట, మే 6 (జనం సాక్షి):** రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పాలని బిజెపి చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో జై శ్రీరామ్ అంటే పైనుండి ఏమైనా డబ్బులు రాలుతున్నాయా.. పదవులు వస్తున్నాయా... అని వ్యాఖ్యానించడం పద్ధతి కాదన్నారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం న్యాయం కాదన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని అయన డిమాండ్ చేశారు.

## పిడమర్తి రవికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి


**రాష్ట్ర మాదిగ జేఏసీ ప్రధాన కార్యదర్శి మహంకాళి మల్లేష్**



**తొర్రూరు మే 6 (జనం సాక్షి):** తొర్రూరు డివిజన్ కేంద్రంలో రాష్ట్ర మాదిగ జేఏసీ ప్రధాన కార్యదర్శి మహంకాళి మల్లేష్ మీడియా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ పిడమర్తి రవికి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పిడమర్తి రవి కీలక భూమిక పోషించారన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వారి త్యాగాలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు రాయిశెట్టి ఉపేందర్, మంగళపల్లి యాకయ్య,నాగరాజు, బాలాజీ, సుధాకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు .

## యువతి ఆత్మహత్య

**గూడూరు,మే06(జనంసాక్షి):** ప్రేమ పేరుతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్లగా ఎస్ఐ గిరిధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట శివారు పాల్య తండాకు చెందిన అనూష(9) నర్సింగ్ ట్రైనింగ్ చేస్తున్న సమయంలో,అదే ఆసుపత్రిలో పనిచేస్తున్న భూక్య గణేష్‌తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. వివాహం చేసుకోవాలంటే గణేష్ అధిక కట్నం కావాలన్నాడు. దీంతో మనస్తాపానికి గురైన అనూష మంగళవారం రాత్రి తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.



## గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహశబరీష్

**గంగారం మే 06 (జనం సాక్షి) :** గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల నిల్వ సిబ్బంది హాజరు పట్టిక తదితర రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలకు మంచి వైద్యం అందించాలని సిబ్బంది అందుబాటులో ఉండాలని చూచించారు.కలెక్టర్ వెంట స్థానిక ఎమ్మార్వో బాలకిషన్.గంగారం ఎస్సై కోటేశ్వర్ రావు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి, మే 6 (జనం సాక్షి)** : వరంగల్ జిల్లా పరిధిలోని ఏనుమాముల ఈవీఎం గోదాంను బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఉన్నాయా లేదా అని కలెక్టర్ సమీక్షించారు. గోదాంలో విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యల అమలుపై సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.సంధ్య రాణి , వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఏజెన్సీ చట్టాలకు తూట్లు...

**జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి**

**ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దు...**

**ఎంపీడీవో జమ్మిలాల్ నాయక్ కి వినతి పత్రం అందజేసిన గొండ్వానా సంక్షేమ పరిషత్**



**నూగూర్ వెంకటాపురం మే6 (జనం సాక్షి ):** ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలు విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు పర్మిషన్లు ఇవ్వద్దని పూనెం సాయి డిమాండ్ చేశారు.బుధవారం గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరుల అక్రమ భవనాలకు అక్రమ పర్మిషన్లు ఇవ్వద్దని వెంకటాపురం ఎంపీడీవో జమ్మిలాల్ కి జిఎస్పీ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ..5 వ షెడ్యూల్ ప్రాంతమైన వెంకటాపురం మండల కేంద్రంలో రోజురోజుకీ విచ్చలవిడిగా ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారనిఅన్నారు.అక్రమ భవనాలకు అడ్డుకట్ట వేయాలని,ఏజెన్సీ చట్టాలను తుంగలో అని వాటిని అడ్డుకోవాలని ఎంపీడీవోని కోరారు.పార్లమెంటు చట్టాలకి అధికారులే తూట్లు పొడుస్తున్నారనీ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.గ్రామకంతం భూములను గిరిజనేతరులు ఆక్రమించుకొని,కొత్త నిర్మాణాలు చేస్తుంటే అధికార యంత్రాంగం మాత్రం చోద్యం చూస్తుందా అని ఆయన ప్రశ్నిచారు . ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదేననీ,5 వ షెడ్యూల్లో పార్లమెంటు చట్టాలైన 1/70. పిసా చట్టాలను అమలు చేయలేని అధికారులను మైదాన ప్రాంతాలకి బదిలీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జా చేసిన గిరిజనేతరులపై 6 ఏ.6బి,ఎల్టీ ఆర్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ ఉన్నారు.

# రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి సీతక్క**



**గోవిందరావుపేట (జనం సాక్షి) :** రైతులను రాజులు చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. బుధవారం గోవిందరావుపేట సబ్ మార్కెట్ యార్డ్‌లో 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా రుణమాఫీ చేపట్టామని,రైతు భరోసా ద్వారా వ్యవసాయ పెట్టుబడులు అందిస్తున్నామని వెల్లడించారు. వ్యవసాయ యంత్రాల కొనుగోలుకు ప్రత్యేక సబ్సిడీలు కల్పిస్తున్నట్లు చెప్పారు. హనుమకొండలో మూడు రోజులపాటు జరుగుతున్న రైతు వారోత్సవాల్లో యంత్రాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా, భౌగోళిక పరిస్థితులు,మార్కెట్ డిమాండ్‌ను బట్టి వరి,పప్పుధాన్యాలు,పత్తి, పామాయిల్, కందులు, జొన్నలు వంటి పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చే పంటలు,పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.